

కాకతీయుల కళావైభవానికి ప్రతీక

# గణపురం కోటగుళ్లు

కానుగంటి మధూకర్

కాకతీయుల కళావైభవానికి ప్రతీక

# గణపురం కోటగుళ్లు


**కానుగంటి మధూకర్**

సీనియర్ జర్నలిస్ట్



**ప్రచురణ**

**జిల్లా పౌరసంబంధాల శాఖ**

**వరంగల్ జిల్లా**

**GANAPURAM KOTAGULLU**
**- KANUGANTI MADHUKAR**

*Published by:*
*K.VENKATA RAMANA*
*Dist., Public Relation Officer*
*Warangal Dist.*

*First Edition:* **24 September 2013**
*On the occasion of Kakatiya Festival held at Ganapuram (M),*
*on 24th, 25th, 26th September 2013.*

*Author Address:*
Kanuganti Madhukar,
Senior Journalist
H.No. 20-451/1, Mamatha Nagar,
P ARKAL- 506 164, Warangal Dt.,
Phone: 9866165516
*email:* kanuganty@gmail.com

*Cover Design and Layout:*
**A. Tirupatayya**
*Photos:*
**B.Kiran (Parkal), D. Ashok, K. Goutham (Ghanpur-M)**

*Printed at:*
**Om Sai Graphics,**
Narayanaguda, Hyderabad

రెండు శతాబ్దాలపాటు మహోజ్వలంగా వెలుగొందిన కాకతీయ సామ్రాజ్యంలోని ప్రతి స్థలం కూడా ఒక చారిత్రక ఔన్నత్యానికి గీటురాయి.

ఎన్నో శిల్పకళాఖండాలు, పురావస్తు కట్టడాలు, ప్రకృతి రమణీయ దృశ్యాలను తన ఒడిలో నిక్షిప్తం చేసుకుని పర్యాటకులకు కనువిందు చేస్తూ విరాజిల్లుతున్నాయి.

ఇటువంటి కళాపోషకులైన కాకతీయ రాజుల కళాసౌందర్యానికి గణపురం దేవాలయ సముదాయం ఒక చక్కటి ఉదాహరణ.

ఈ దేవాలయ సముదాయాన్ని ' కోటగుళ్లు' అని కూడా అంటారు.

కాకతీయుల కాలం నాటి అపూర్వ వారసత్వ సంపద, సుసంపన్నమైన సాంస్కృతిక వైభవానికి గత గుర్తుగా ఇది నిలుస్తుంది.

కాకతీయ  రాజులు పురం, దేవాలయం, సరస్సులు అనే మూడు వాస్తు నిర్మాణ సూత్రాలకు అనుగుణంగా పరిపాలన చేశారు.  ఈ మూడు వాస్తు నిర్మాణ సూత్రాల విధాన క్రమంలోనే గణపురం( గణపవరం) పట్టణం, గణపేశ్వారాలయం(మందిరం), గణపసముద్రం( సరస్సులు) నిర్మించారు.



గణపేశ్వరాలయము



### గణపురం

కాకతీయుల కాలంలో గణపురం ఒక పట్టణంగా పేరొందింది. కాకతీయ సప్తమ చక్రవర్తి, 63 సంవత్సరాల సుదీర్ఘపాలన చేసి తెలుగువారందరినీ ఒక గొడుగు కిందకు తెచ్చిన గణపతి దేవ చక్రవర్తి పేరున గణపవరం (గణపురం), గణపేశ్వరాలయం( ఆలయం), చెరువు (గణపసముద్రం)లు నిర్మించబడ్డాయి.

గణపదేవ చక్రవర్తికి అత్యంత సన్నిహితుడు రేచెర్ల రుద్రారెడ్డి సేనాని మూడవ కుమారుడు గణపతి రెడ్డి ఆధ్వర్యంలో క్రీ.శ 1200 నుంచి 1234 మధ్యకాలంలో గణపవరాన్ని నిర్మించినట్లుగా శాసనాలు తెలియజేస్తున్నాయి.

రామప్ప దేవాలయం క్రీ.శ 1213లో శ్రీమఖ నామసంవత్సరంలో పూర్తికాగా, 21ఏళ్ల అనంతరం 1234 సంవత్సరంలో అంటే జయనామ సంవత్సరం వైశాఖ శుద్ధ త్రయోదశి, బృహస్పతివారంనాడు ఈ దేవాలయంలో గణపేశ్వరస్వామి ప్రతిష్ట చేసినట్లుగాను, ఆపై దేవాలయ నిర్వహణకు 40 ఎకరాల మాగాణి భూములు సమకూర్చినట్లుగా ఆధారాలున్నాయి. నాటి శిల్పకళ, ప్రజల సౌకర్యార్థం నాటి పాలకులు కల్పించిన వసతులు ఇప్పటికీ గణపురంలో గోచరిస్తాయి.

### గణపసముద్రం

కాకతీయులు గణప సముద్రాన్ని 14 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం, 2.2 కిలోమీటర్ల పొడవైన కట్ట, 30 అడుగుల ఎత్తు, 56.3 మీటర్ల పొడవున్న మత్తిడితో



గర్భాలయంలోని శివలింగం





తవ్వకాల్లో బయల్పడ్డ విష్ణుమూర్తి, సూర్యవిగ్రహాలు



**ఆలయ ప్రాంగణంలో శిథిలమైన కళ్యాణ మండప దృశ్యం**

*నిర్మించారు. చెరువు కింద దాదాపు నాలుగువేల ఎకరాలకు పైగా ఆయకట్టు సాగవుతుంది. వర్షాకాలంలో చెరువు మత్తిడి ఉన్నత శిఖరం నుంచి చూసేవారికి ఒక అందమైన జలపాతంగా కనిపిస్తూ ప్రకృతి సౌందర్యానికి వన్నె తెస్తుంది.*

## కోటగుళ్లు చేరుకోవడం ఎలా?

*వరంగల్ జిల్లా కేంద్రానికి గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్లు 55 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. ఇక్కడికి చేరుకోవాలంటే పరకాల మీదుగా గణపురం క్రాస్(గాంధీనగర్) నుండి రవాణా సౌకర్యం కోటగుళ్ల వరకు కలదు.*

*కరీంనగర్ జిల్లా నుంచి వచ్చే సందర్శకులు హుజురాబాద్-పరకాల నుంచి, భూపాలపల్లి మీదుగా వచ్చే వారు కూడా గాంధీనగర్ మీదుగా చేరుకోవచ్చు. ఖమ్మం, ములుగు ప్రాంతాలకు చెందిన వారు జంగాలపల్లి, వెంకటాపురం, పాలంపేట మీదుగా గణపురం కోటగుళ్లకు చేరుకోవచ్చు. ఆర్టీసీతో పాటు ప్రైవేటు వాహనాలు కూడా అందుబాటులో ఉంటాయి.*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2325**

* * *